RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 262 | మంగళవారం, మార్చి 03 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## ఇరాన్‌పై యుద్ధం నాలుగు వారాలు ఉండొచ్చు: డొనాల్డ్ ట్రంప్



**హైదరాబాద్ మార్చి 02 :** ఇరాన్‌పై సైనిక చర్యకు నాలుగు వారాలు ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. బ్రిటిష్ వార్తాపత్రిక డైలీ మెయిల్‌తో ట్రంప్ మాట్లాడుతూ "ఇరాన్ ఒక పెద్ద దేశం కాబట్టి ఇది నాలుగు వారాలు లేదా అంతకంటే తక్కువ సమయం

మిగతా2లో...

## దాడిలో గాయపడ్డ ఖమేని భార్య మృతి

● ఇరాన్ అధికారిక వార్తా సంస్థ వెల్లడి



**టెహ్రాన్, 02 :** అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ గత శనివారంనాడు తొలిసారి టెహ్రాన్‌పై జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భార్య మన్సూరే ఖోజాస్తే సోమవారంనాడు మరణించినట్టు ఆదేశ అధికారిక వార్తా సంస్థ

మిగతా2లో...

## పశ్చిమాసియా ఘటనలతో ఉద్రిక్తత

### అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్



**న్యూఢిల్లీ,మార్చి 02 :** ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్య, ఇందుకు ప్రతిగా ఇరాన్ జరుపుతున్న దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణలు, డ్రోన్ దాడులపై విరుచుకుపడుతుండటం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ఫోను చేశారు. ఇరువురు నేతలతో సంభాషణల్లో సౌదీ అరేబియా, బహ్రెయిన్‌పై ఇరాన్ జరుపుతున్న దాడులను మోదీ ఖండించారు. రెండు దేశాల్లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు. కాగా, దీనికి ముందు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మోదీ ఫోనులో

మిగతా2లో...



## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

**వికారాబాద్,మార్చి 02 :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో...

అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం

రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం

డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్

## జల్లికట్టులో తీవ్ర విషాదం

-ఎద్దు పొడవడంతో ముగ్గురు దుర్మరణం



**చెన్నై,02 :** శివగంగై జిల్లాలో ఏర్పాటు చేసిన జల్లికట్టులో తీవ్ర విషాదం నెలకొంది. సోమవారం జరిగిన ఈ క్రీడలో ఎద్దు పొడవడంతో ముగ్గురు మరణించారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. స్థాని కుల సహాయంతో వారందరినీ పోలీసులు ప్రభుత్వాసుపత్రికి మిగతా2లో...

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**కామారెడ్డి,మార్చి 02 :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు.

మిగతా2లో...

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

- క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత




**హైదరాబాద్,మార్చి 02 :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెల కొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన

మిగతా2లో...

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

- తెలంగాణవాసులకు హెల్ప్ లైన్




**న్యూఢిల్లీ,మార్చి 02 :** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మిగతా2లో...

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన యువతీ యువకులకు

జర్నలిస్టుగా పనిచేసేందుకు గొప్ప సదవకాశం

హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

నూతన ఒరవడి, సంచలన కథనాలతో మీ ముందుకు దూసుకొస్తున్న "హైదరాబాద్ ఎస్టేట్ దినపత్రిక" కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు డివిజన్ల స్థాయిల్లో పనిచేయుటకు ఇన్ ఛార్జీలు, విలేకరులు కాలెను

hyderabadestatetelugudaily999@gmail.com

Cell : 9951693876, 9848456534 ఎడిటర్ : బట్టు లక్ష్మినారాయణ.



## సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

- ఇ-వేలంలో భారీగా అక్రమాలు
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సిఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,మార్చి 02 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సూర్యా పేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్ర మాలు చోటు చేసుకున్నాయని స్వతంత్ర విచా రణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారె స్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించారని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాల్లో లోపం, లాటిట్యూడ్, లాంగిట్యూడ్, డీజీపీఎస్ సర్వే వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. జియోలాజికల్ నివేదికలు సైతం లేవని ఆరోపించారు. మినరల్ ఆక్షన్ రూల్స్-2015 ఉల్లంఘన జరిగిందని హైకోర్టు సూచనలు పట్టించుకోలేదన్నారు. పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్ల ప్రకటన,కంపెనీల ఎంపికపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు. మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపిం చారు. కేసులు ఎదుర్కొంటున్న డెక్కన్ సిమెంట్స్, ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు బ్లాక్‌ల కేటాయింపుపై సందేహాలున్నాయని తెలిపారు. టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అన్ని అనుమతుల తర్వాతే పారదర్శకంగా కొత్త వేలం నిర్వహించాలని సూచించారు. గనుల శాఖ చేపట్టిన ఈ వేలం ప్రక్రియ పారదర్శకతకు విరుద్ధంగా సాగిందని ఆయన విమర్శించారు.

మిగతా2లో...

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# పశ్చిమాసియా ఘటనలతో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. ఆదివారం రాత్రి భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీకి కూడా మోదీ అధ్యక్షత వహించారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాల, ఆయా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై సమావేశంలో చర్చించారు. సంభాషణకు సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను పంచుకున్నారు. యూఏఈ అధ్యక్షుడిని తన 'సోదరుడు' అని సంబోధిస్తూ, అక్కడ జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యంగా యూఏఈలో నివసిస్తున్న భారతీయ సమాజం భద్రత పట్ల ఆ దేశం చూపుతున్న శ్రద్ధకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ అధ్యక్షతన న్యూఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ అత్యవసరంగా భేటీ అయ్యింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తే రాజకీయ మరియు ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక నిర్ణయాలపై ఈ కమిటీ కసరత్తు చేసింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్. జైశంకర్ మరియు నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. దేశ భద్రతకు సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకునే ఈ కమిటీ, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ అనుసరించాల్సిన విదేశాంగ విధానం మరియు అంతర్జాతీయ వేదికలపై వినిపించాల్సిన స్వరంపై స్పష్టతనిచ్చింది. యుద్ధం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని కనిష్ఠం చేసేలా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తె అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

(మొదటి పేజీ తరువాయి)

దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది. దేశంలోని చాలా నగరాల్లో 7 నుంచి 25 నిమిషాల పాటు బ్లడ్‌మూన్‌ను వీక్షించే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు దాదాపు 20 నిమిషాలకుపైగా సమయం వరకు గ్రహణాన్ని వీక్షించనున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి భారతదేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాలు అత్యంత అనుకూలమైనవి. ఈ ప్రాంతాల్లో త్వరగా చంద్రోదయం అవుతుంది కాబట్టి గ్రహణం ఎక్కువ సేపు ఉంటుంది. ఇటానగర్,గువహటి, సిలిగురి, కోల్‌కతా వంటి నగరాల్లో గ్రహణం అత్యంత స్పష్టంగా, ఎక్కువ సమయం పాటు కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24ఠ7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ప్రజలకు గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు



**హైదరాబాద్,మార్చి 02 :** తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోళీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. అలాగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల్లో రంగులు నింపాలని కోరుకున్నారు.

# సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)



టెండర్ నోటీసు జారీకి ముందే మినరల్ బ్లాక్‌లను ఖచ్చితంగా గుర్తించి పూర్తి వివరాలు వెల్లడించడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఈ అక్రమ టెండర్లపై మరింత ఆందోళన కలిగించే అంశాలను కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. న్యాయపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వేలాన్ని ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సూచనలను పట్టించుకోకపోవడం, చట్టపరమైన , పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం వంటి అంశాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. మైన్స్ అండ్ జియోలజీ శాఖ లీగల్ ఆఫీసర్ ఈ బ్లాక్‌ల సమాచారాన్ని గోప్యంగా పేర్కొంటూ ఫిర్యాదుదారునికి ఇవ్వడానికి నిరాకరించడం పారదర్శకతపై అనుమానాలు పెంచుతోందని అన్నారు. ప్రస్తుత వేలం ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే నిలిపివేయాలని, టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర , పారదర్శక విచారణను నిర్ణీత కాలపరిమితి లో పూర్తి చేయాలని, అవసరమైన శాస్త్రీయ సర్వేలు, జియోలాజికల్ డేటా వెల్లడి, అటవీ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా కొత్త టెండర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ లేఖ ప్రతులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపారు.

# ఇరాన్‌పై యుద్ధం నాలుగు వారాలు ఉండొచ్చు: డొనాల్డ్ ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

పడుతుంది" అని అన్నారు. ఇంతలో, అవసరమైతే తమ ప్రయోజనాలను మరియు గల్ఫ్ మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఇరాన్‌పై "రక్షణాత్మక చర్య" తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఫ్రాన్స్, జర్మనీ మరియు యుకె ఆదివారం తెలిపాయి. అదే సమయంలో, గల్ఫ్ దేశాలలో ఆందోళనలు పెరుగుతున్నాయి. బహ్రెయిన్‌లోని సల్మాన్ ట్రేడింగ్ జోన్‌లో ఒక విదేశీ నౌక క్షిపణి శిథిలాలతో ఢీకొన్న తర్వాత సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక ఆసియా వ్యక్తి మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు.ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలపై దాడులను తీవ్రతరం చేసిన తర్వాత మొత్తం గల్ఫ్ ప్రాంతం యుద్ధం అంచున ఉంది. ఆదివారం, ఇరాన్ దుఖ్మ్ ఓడరేవుపై దాడి చేసి, ఒమన్‌కు తన దాడులను విస్తరించింది. మలయాళీలు సహా ప్రవాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అల్ జజీరా ప్రకారం, ఇరాన్ దాడిలో యుఎఇలో ముగ్గురు మరియు కువైట్, బహ్రెయిన్‌లలో ఒక్కొక్కరు మరణించారు.మధ్యప్రాచ్యంలో జరిగిన దాడిలో ముగ్గురు యుఎస్ సైనికులు మరణించారు. ఐదుగురు సైనికులు గాయపడ్డారు. ఇంతలో, అరేబియా సముద్రంలో యుఎస్ విమాన వాహక నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై నాలుగు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ పేర్కొంది. భూమి మరియు సముద్రం ఇప్పుడు ఉగ్రవాద దాడి చేసేవారికి శ్మశానవాటికలుగా మారుతుందని కూడా ఆ ప్రకటన పేర్కొంది.మరోవైపు, ఇరాన్ యుద్ధనౌకను ముంచివేసినట్లు అమెరికా పేర్కొంది. విమాన వాహక నౌకపై దాడి జరిగిందని అమెరికా ఖండించింది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని గౌరవించని అమెరికన్ సామ్రాజ్యవాద శక్తుల దాడుల నుండి తనను తాను రక్షించుకోవడానికి ఇరాన్ తన చర్యలను కొనసాగిస్తోంది. పౌరులను చంపిన యుఎస్-ఇజ్రాయిల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలోని యుఎస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది.

# దాడిలో గాయపడ్డ ఖమేని భార్య మృతి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. ఖమేనీ నివాసంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటికే ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనుమరాలు మృతి చెందారు. ఖమేనీ మృతితో ఇప్పటికే ఉద్రిక్తతలు చోటుచేసుకోగా, మన్సూర్ ఖోజాస్తే కూడా మరణించడంతో టెహ్రాన్ నాయకత్వంపై ఒత్తిడి పెరిగి ఉద్రితకలు మరింత పెరిగే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సామ్రాజ్యవాద శక్తుల దాడులను భీకరంగా తిప్పికొడతామని ఇప్పటకే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. అమెరికా స్థావరాలే లక్ష్యంగా అమెరికా మిత్రదేశాలుగా ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాక్ వరుసదాడులు జరుపుతోంది. దీంతో తక్షణమే ఇరాన్ దాడులు ఆపాలంటూ 6 గల్ఫ్ దేశాలు సోమవారంనాడు ఒక సంయుక్త ప్రకటన చేశాయి. ఇరాన్ దాడులు ప్రాంతీయ భద్రతకు ముప్పుగా పరిణమించనున్నట్టు తెలిపాయి. యుద్ధం పొరుగుదేశాలతో కాదని, తెలివి తెచ్చుకోవాలని యూఏఓ హెచ్చరించగా, దాడులు ఆపకపోతే ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసు నంటూ ఆ సంయుక్త ప్రకటన పేర్కొంది. ఇజ్రాయెల్ సైతం ఇరాన్‌తో పాటు లెబనాన్‌కు దాడులను విస్తరించింది. హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్ భూభాగంపై రాకెట్లు, డ్రోన్లతో దాడులకు పాల్పడటంతో ఇజ్రాయెల్ సైన్యం సైతం యుద్ధం దీర్ఘకాలం జరిగే అవకాశాలుంటాయని హెచ్చరించింది. సూయజ్ కాలువ గుండా జరిగే షిప్పింగ్‌ను కొన్ని కంపెనీలు ఇప్పటికే సస్పెండ్ చేశాయి. మధ్యప్రాచ్యంలోని పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లో యుద్ధం ఇరాక్ తరహాలోనే ముగింపు లేని యుద్ధం కావచ్చనే అభిప్రాయాలను అమెరికా రక్షణ కార్యదర్శి పీటె హెగ్సెత్ తోసిపుచ్చారు. ఇరాక్‌తో పోల్చవద్దని, ఇది ఎంతమాత్రం ముగింపలేని యుద్ధం కాదని, ఇరాన్ సైనిక శక్తిని ధ్వంసం చేసేందుకు చేపట్టిన నిర్ణయాత్మకమైన దాడి అని చెప్పారు.

# జల్లికట్టులో తీవ్ర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జల్లికట్టు సందర్భంగా సరైన భద్రతా చర్యలు చేపట్టలేదని.. అందువల్లే ఇలా జరిగిందంటూ స్థానికులతో పాటు బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. మరో వైపు ఈ ఘటనలో మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇప్పటికే ఆసుపత్రికి చేరుకున్నారు. తమిళనాడులో జల్లికట్టు పోటీలను సంప్రదాయ క్రీడగా ప్రజలు జరుపుకొంటారు. ఈ క్రీడలను చూసేందుకు ఏపీ, తెలంగాణ ప్రజలు భారీగా తమిళనాడుకు తరలివస్తారు. పరుగులు తీస్తున్న పశువులను పట్టుకోవడానికి యువకులు ఉత్సాహంగా పోటీపడి పరుగెడతారు. ఇలాంటి సమయంలో కొన్నిసార్లు ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుంటాయి.

# నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట,మార్చి 02 :** ఈ నెల 3న సంపూర్ణ చందగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చందగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు.

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి)

దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ – 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు.దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# వేయికోట్లు వసూలుకు వచ్చారా..?: రాహుల్ రాకపై కెటిఆర్ ఎద్దేవా

**హైదరాబాద్,మార్చి 02 :** లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు.





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-**
పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు.ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. 24ఐ7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:(న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది) వందన బరువా : o91 9871999044: సీహెచ్. చక్రవర్తి : 91 9958322143: జావేద్ హుస్సేన్ : 9910014749: రక్షిత్ నాయక్ 91 9643723157:మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థి తులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవ సరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-**
పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు.ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. 24ఐ7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:(న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది) వందన బరువా : o91 9871999044: సీహెచ్. చక్రవర్తి : o91 9958322143: జావేద్ హుస్సేన్ : 9910014749: రక్షిత్ నాయక్ : o91 9643723157:మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సి సెల్ వైస్ చైర్మన్ గంటశ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో .....

**( హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ )**
తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మా వంతు సేవగా ఈ రోజు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా భావిస్తున్నాము.విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం ఇవ్వడం, పరీక్షల సమయంలో వారికి అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి విజయయాత్రకు తోడ్పడటం మా లక్ష్యం. యువత శక్తినే దేశ భవిష్యత్తుగా భావించే నాయకుడు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే చిన్న ప్రయత్నమే ఈ కార్యక్రమం.సేవా దృక్పథంతో, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఆయనకు ఆయురారోగ్యాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామ ఈ కార్యక్రమంలో డాక్టర్ బి పృథ్వి గార్డ్ డాక్టర్ అండ్ మెడికల్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. జక్కిడి సత్య తేజ రెడ్డి. వినోద్ యాదవ్. రాజశేఖర్ రెడ్డి. విట్టల్ రెడ్డి. బోనం రఘుపతి. మున్నా మన్సూరాబాద్ డివిజన్ నాయకుడు పాల్గొన్నారు



## ఇబ్రహీంపట్నం పోలీస్ ధైర్య సాహసాలు శభాష్



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-** ఇబ్రహీంపట్నం మండలం కప్పా పహాడ్ గ్రామంలో రైతుల వ్యవసాయ భూమిలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో రైతులు గమనించి ణఖ్రీ 100 కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కోసం వేచి చూడకుండా తమ వంతు ప్రయత్నం చేశారు. చెట్ల కొమ్మలతో మంటలను ఆర్పే ప్రయత్నం చేసి విజయవంతంగా మంటలను ఆర్పి వేశారు. హోంగార్డ్స్ మోహన్ దాస్, రాజయ్యల ధైర్యానికి, సమయస్ఫూర్తికి రైతులు మెచ్చుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థినిల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను విధుల నుంచి తొలగించాలి

- ప్రభుత్వ సంక్షేమ వసతి గృహలపై పర్యవేక్షణ కరువు
- నిద్ర మత్తులో ఉన్నతధికారులు
- యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్


**హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్/హన్మకొండ ప్రతినిధి ప్రకాష్ :**
భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఎస్సీ బాలికల వసతి గృహంలో నిన్న రాత్రి విద్యార్థినిలు విద్యుత్తు మోటారు నీటి కోసం కరెంటు ఫీజులు పెట్టడాన్ని జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం ఎస్సీ బాలికల వసతి గృహంలో నిన్న రాత్రి విద్యార్థినిలు నేరుగా వెళ్లి విద్యుత్ మోటారు నీటి కోసం నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ వారే స్వయంగా ఫీజులు పెట్టి నీటి సౌకర్యాన్ని వినియోగించుకోవడం రోజువారి



దినచర్యగా చేస్తున్నారని అన్నారు హాస్టల్లో విద్యార్థినిల చేత పనిచేపించడం అదేవిధంగా స్వయంగా విద్యార్థినిలు వారి ప్రాణాలను లెక్కచేయకుండా వెళ్లడం దురదృష్టకరమని అన్నారు రాత్రిపూట కనీసం వాచ్మెన్ మరియు సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేయవలసిన పనిని కేవలం విద్యార్థినిలు చేయడం ఏమిటని మండిపడ్డారు సంబంధిత వార్డెన్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా రావడం విధినిర్వహణలోపం కనబడుతుందని విద్యార్థులు ఉదయం పూట టిఫిన్ చేసే సమయంలో కూడా వార్డెన్ ఉండడం లేదని అదేవిధంగా విద్యార్థులకి ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే ఆ కడుపు కోత ఎవరికి ఉంటుందని అది అర్థం చేసుకొని వార్డెన్ విద్యార్థులు చేత పనిచేయడం దురదృష్టకరమని ఇలాంటి పనులు చేపించిన వార్డెన్ ను విధుల నుంచి తొలగించాలని అదేవిధంగా మరెప్పుడూ పునరుత్వం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు సమయపాలన పాటించకుండా మరియు విద్యార్థినిల చేత పని చేయించడం వంటి వాటికి బాధ్యులైన వార్డెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని లేని యెడల జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని తెలిపారు

## రక్తదాన శిబిరం పాల్గొన్న పట్నం పోలీసు అధికారులు

**- ఇబ్రహీంపట్నం కోర్టు న్యాయవాదుల అసోసియేషన్ బార్ ఆధ్వర్యంలో.**




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణంలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం లో పాల్గొన్న పోలీసు అధికారులు ఏసిపి కేపీవి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ ఎం మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్, ఎస్సై చందర్ తోపాటు పలువురు పోలీసులు, న్యాయవాదులు ఎన్ అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేష్,రవి కిరణ్ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు, ఈ సందర్భంగా ఏసిపి కెవిపి రాజు మాట్లాడుతూ రక్తదానం మరొకరి ప్రాణదానమని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇవ్వచ్చని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం ఇస్తుండాలని సూచించారు, యువత న్యాయ శాస్త్రం పట్ల, చట్టం పట్ల అవగాహన కూడా కలిగి ఉండాలని సూచించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉద్యోగులకు మద్దతుగా నిరాహార దీక్ష

**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 2:-**
హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్.. ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్ ఉద్యోగులకు మద్దతుగా నిరహార దీక్ష కార్యక్రమం.ఎంపీ డీకే అరుణ, పెనం మీద నుంచి పొయ్యి లో పడినట్లు అయ్యింది పరిస్తితి. అధికారంలోకి రావడానికి అనేక మాయమాటలు చెప్పి ప్రజలను వంచించి, మోసగించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు- డిఎ లు, పిఆర్ సి లు ఎప్పటికప్పుడు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన ఇప్పటికి డిఏ లు, పిఆర్ సి లు లేవు. రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి, పదవి విరమణ చేసే నాటికి పెద్ద మొత్తంలో డబ్బు రావాలని, ఉద్యోగులు నెలనెల దాచుకున్న డబ్బు కూడా చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.
దాదాపు 70 మంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూసి ప్రాణాలు కోలోయారు.బీజేపీ మద్దతు:బీజేపీ మీ అందరికి మద్దతుగా ఈ దీక్ష చేపట్టింది. తెలంగాణ ప్రజలను ప్రభుత్వం మోసం చేసిన ప్రతి తీరు ఎండగడుతాం.ప్రభుత్వానికి విజ్ఞప్తి : ఎన్నికల ముందు



ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ క్లియర్ చేయాలి. 24 గంటలలో రిటైర్ ఉద్యోగుల బకాయిలు చెల్లించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను డీకే అరుణ తెలియజేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:- రంగారెడ్డి జిల్లా సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా వేడుకలను సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయం ప్రజావాణికీ 51 ఫిర్యాదులు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 2:- రంగారెడ్డి జిల్లా: ప్రజావాణికి(51)ఫిర్యాదులుసోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (51) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-- 11, ఇతర శాఖలు - 40, మొత్తం 51 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా..... మాట!

మనిషిలో సంకల్పం,పట్టుదల గొప్పదైనప్పుడు..
ప్రతి మనిషి అనుకున్న లక్ష్యాన్ని ఖచ్చితంగా చేరుకుంటాడు..
తను నడిచే దారిలో,ఎన్ని ముళ్లపోదలు,
బండరాళ్లు ఎదురుపడ్డా,అక్షణం మాత్రమే,
అతని ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి..
ఓడిపోయినా ప్రతిసారి లేచి,మళ్ళీ ప్రయత్నిస్తే,
జీవిత అనుభవం,ఓగుణపాఠం నేర్పుతుంది..
ఆలోచన విధానంలో మార్పు మొదలవుతుంది..
తనలో ఉండే బలమైన నమ్మకమే,
అతన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది..
అనుకున్న లక్ష్యన్ని సాధించాక,
మనిషి ప్రవర్తనలో మార్పు రాకూడదు..
ఓటమి చెందిన వారిని చూసి,నవ్వుకోకూడదు..
ఈర్ష్య,ద్వేషం దారి దాపుల్లోకి కూడ రానివ్వకూడదు..
ఏ విదంగా కష్టపడితే ఫలితం సాధించవచ్చో, ఇతరులకు విడమరచి చెప్పాలి..
సాటి మనుషులకు సాయం చేసే గుణం మెండుగా ఉన్నప్పుడే జనం నోళ్ళల్లో నానుతావు..
ఈ సమాజంలో మంచోడిగా ముద్ర వేసుకుంటావు!

పెద్దపల్లి రాజన్న...
జవశ్రీ.శ్రీ:9848174314

# మహిళ దినోత్సవం సందర్భంగా వందరోజుల ప్రత్యేక ఆరోగ్య సేవ కార్యక్రమాలు

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 2:-
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలు,మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టితో చేపట్టిన వందరోజుల ప్రత్యేక ఆరోగ్య సేవల కార్యక్రమాలు, జిల్లాలో అమలు జరుగబోతున్న హెచ్ పి వి టీకా కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయ సముదాయంలో కొంగరకలాన్ వద్ద మహిళా ఉద్యోగులు, ఇతరులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు స్క్రినింగ్ పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందించబడతాయనీ, అదనంగా జిల్లాలో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం మొదటి దశలో మాతృ ఆరోగ్యము శిశు ఆరోగ్యము, వృద్ధులు ఆరోగ్యం పై ప్రత్యేక చర్యలు




చేపట్టబడుతున్నాయి, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ పిల్లల ఆరోగ్య పరీక్షలు, వృద్ధుల అవసరమైన వైద్య సేవలు సమగ్రంగా అందించేందుకు కార్యాచరణ రూపొందించబడినది. అలాగే బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెచ్ పి వి టీకా కార్య క్రమము సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో మహిళల ఆరోగ్యం మెరుగుపడేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలిత దేవి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-
తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానంతెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు (హకీంపేట్ --కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ) లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థుల ఎంపికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది.ఆన్లైన్ రిజిస్ట్రేషన్ విద్యార్థినీ విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ ద్వారా లేదా కంప్యూటర్ ద్వారా తేదీలు: 26.02.2026 నుండి 04.03.2026 వరకు టిజిఎస్ఎస్. తెలంగాణ. గవర్నమెంట్. ఇన్. వెబ్సైట్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. మండల స్థాయి ఎంపికలు, ఇతర వివరాల కోసం సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించవలెను. ఎంపిక ప్రక్రియమండల స్థాయి తేదీలు: 13.03.2026 నుండి 17.03.2026 వరకుమండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించబడునుఎంపిక తేదీల వివరాలకు సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించవలెను
మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయికి అర్హులుజిల్లా స్థాయితేదీలు: 28.03.2026 నుండి 01.04.2026 వరకుస్థలం: సరోజ్నగర్ ఇండోర్ స్టేడియం, ఎల్.బి. నగర్మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనవలెనురాష్ట్ర స్థాయితేదీలు: 27.04.2026 నుండి 01.05.2026 వరకుజిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులనే రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపబడును అర్హతలు (నాలుగో తరగతి కొరకు)వయస్సు: 8 నుండి 9 సంవత్సరాల మధ్య ఉండాలి.జనన తేది: 01.09.2017 నుండి 31.08.2018



మధ్య జన్మించి ఉండాలి అవసరమైన ధృవపత్రాలుజనన ధృవీకరణ పత్రంఆధార్ కార్డుకుల ధృవీకరణ పత్రంప్రోగ్రెస్ కార్డు / స్కూల్ బోనాఫైడ్పాస్పోర్ట్ సైజు ఫోటోలు
నిర్వహించు పరీక్షలుఎత్తు, బరువు కొలత30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్స్టాండింగ్ బ్రాడ్ జంప్800 మీటర్ల రన్6ఐ10 మీటర్ల షటిల్ రన్మెడిసిన్ బాల్ త్రోవర్టికల్ జంప్ఫ్లెక్సిబిలిటీ టెస్ట్
తేదీ: 02-03-2026 నాడు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐ.ఏ.ఎస్. చేతుల మీదుగా, ఎస్. స్వర్ణలత, జిల్లా యువజన, క్రీడల అధికారి, రంగారెడ్డి జిల్లాతో కలిసి, ఇతర జిల్లా అధికారుల సమక్షంలో, కోంగరకలాన్ లోని సమగ్ర కలెక్టరేట్ కార్యాలయంలో స్పోర్ట్స్ స్కూల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది."ఎస్. స్వర్ణలత, జిల్లా యువజన, క్రీడల అధికారి, రంగారెడ్డి జిల్లా. సి. నారాయణ రెడ్డి, ఐ.ఏ.ఎస్.,జిల్లా కలెక్టర్, చైర్మన్,డిఎస్ఏ, రంగారెడ్డి జిల్లా.

# వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న సుగాలి రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

--ప్రజా సమస్యల పరిష్కార వేదిక మాచర్ల





హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మాచర్ల
మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం సింగారుట్ల తండా సనిగండ్ల పంచాయతీకి చెందిన ఎస్టీ తెగకు చెందిన సుగాలి కులస్తులు సుమారుగా 6 తరాలుగా 362 ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆవ్యవసాయ భూమిని ఇటీవల కాలంలో జిల్లా అధికారులు సర్వే చేశారు. భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లాను సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సంజన సింహాకు పరిశీలించాలని కోరారు. రెవిన్యూ క్లినిక్ లో భాగంగా కారంపూడి మండల తాహసిల్దార్ , దేవదాయ శాఖ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసే సుగాలి రైతులకు అన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి, ప్రభుత్వ పథకాలు వర్తింప చేసే విధంగా అధికారులు చేయాలని కోరారు. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి.రాంబాబు నాయక్, బి.దావీదు, రైతులు వెంకటేష్ నాయక్, ఆర్ .బాలు నాయక్, ఆర్ .గోంగూ నాయక్, ఆర్ .చిన్న నాయక్ తోపాటు పలువురు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ శ్రీజన్ అభియాన్ ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరం ను ఫిబ్రవరి 21 నుండి మార్చి 2 వరకు వికారాబాద్ లోని హరిత వ్యాలీలో ఏర్పాటు చేయడం జరిగినది. ముగింపు కార్యక్రమానికి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రావడం జరిగింది. వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కుటుంబ సమేతంగా కలిసినారు, ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ.. డిసిసి అధ్యక్ష పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన పదవిని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండుకుంటూ అనునిత్యం ప్రజలకై ప్రజా సంక్షేమానికై ప్రజా సమస్యలు తీర్చడంలో ముందు ఉంటూ. అభివృద్ధికి దోహదపడాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలని రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలను పాటు పడే వారిని అనునిత్యం ఖండించాలని. గాంధీ మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు మేలు చేసే విధంగా అధ్యక్షులు



ఉండాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని వారితో ప్రేమగా మేలగాలని, మహిళలను గౌరవించుకుంటూ వారి అభివృద్ధికి పాటుపడాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల, తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్, విశ్వనాథన్, సచిన్ సావంత్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిలు పలక్ వర్మ, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# వికలాంగులను వైకల్యం పేరుతో అవమానించిన టీఎన్జీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే

**--వి.హెచ్.పి.ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**



**హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) యాచారం మండలం**
హైదరాబాదులో జరిగిన టీఎన్జీవో సమావేశంలో టీఎన్జీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ బహిరంగంగా వేదిక నుండి మాట్లాడుతూ వికలాంగులను వైకల్యం పేరుతో తోంటోడు అని మాట్లాడడం యావత్ వికలాంగుల సమాజానికి అవమానం జరిగింది.ఇట్టి విషయాన్ని వికలాంగుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య మాట్లాడుతూ. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను తీసుకొచ్చిన ఏదో ఒకచోట అవమానాలకు గురవు తున్నారని గుర్తు చేశారు. వికలాంగుల మీద రోజు రోజుకు దాడులు, అవమానాలు, అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయని గుర్తు చేశారు. ఒక ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఉన్నటువంటి మారం జగదీశ్వర్ లాంటి వ్యక్తులే వికలాంగులను అవమానిస్తుంటే ఈ సమాజం ఎటువైపు ప్రయా ణిస్తుందో తెలియని పరిస్థితిలో ఉందని గుర్తు చేస్తున్నాం కాబట్టి తక్షణమే టీఎన్జీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి విషయాన్ని ఆక్ట్ కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్. ఇలాంటి వారిని ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. 24 గంటల్లోపు క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవో భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ప్రజలు ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలి.

**- హోలీ పండుగ రోజున వైన్ షాపులు,బార్ల మూసివేత.**

**- సీపీ జి.సుధీర్ బాబు,ఐపీస్ ఆదేశాలు జారీ.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-**
ఫ్యూచర్ సిటీ కమిషనరేట్, హోలీ పండుగ సందర్భంగా నగరంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా సంబంధిత శాఖ అధికారులకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు 03.03.2026 (మంగళవారం) ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయబడతాయి. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు ఈ ఆదేశాలు వర్తించవు. ప్రజలు ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలని భావించి, తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం ఈ నిర్ణయం తీసుకోబడింది. ఆదేశాలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

# రావిర్యాలలో విషాదం, వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసింది



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-**
మహేశ్వరం మండలం రావిర్యాలలో విషాదం -- వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసిందని కుటుంబ సభ్యుల ఆరోపణలు
మహేశ్వరం మండలం పరిధిలోని రావిర్యాల గ్రామంకు చెందిన మీగడ సంతోష్ కుమార్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఛాతిలో తీవ్ర నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని అత్యవసరంగా తుక్కుగూడలోని విశిష్ట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత సుమారు రెండు గంటల పాటు సరైన వైద్యం అందించలేదని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపిస్తున్నారు. సంతోష్ కుమార్ పరిస్థితి విషమించడంతో, చివరికి మరొక ఆసుపత్రికి తరలించమని సూచించారని తెలిపారు. అయితే అప్పటికే పరిస్థితి చేయి దాటి పోయి, ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంధువులు మరియు గ్రామస్తులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. చికిత్స పేరుతో ఆలస్యం చేయడం వల్లే ప్రాణం కోల్పోయాడని ఆరోపిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి నిర్లక్ష్య వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రులను సీజ్ చేసి, లైసెన్సులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. పోస్ట్‌మార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమై, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సేవల నాణ్యతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఫుడ్ పాయిజన్ అయిన ఎన్.ఐ.టీ విద్యార్థులను పమర్శించిన ఎస్ఎఫ్ఐ బృందం ,

**---మంద శ్రీకాంత్**
**- ఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి**



**హైద్రాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి)హన్మకొండ**నిన్నటి రోజున ఎన్.ఐ.టీ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి హనుమకొండ నాగారంలో ని హంటర్ రోడ్డులో ఉన్నటువంటి మెడికవర్ హాస్పటల్ లో చికిత్స పొందున క్రమంలో ఈరోజు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ బృందంతో కలిసి మెడికల్ హాస్పిటల్ లో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించి దీనికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్.ఐ.టీ లో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు వెంటనే ప్రభుత్వం అధికార యంత్రాంగం వెంటనే ఈ సమస్య పై స్పందించి ఈ ఫుడ్ పాయిజన్ కు కారమైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని విచారణ జరిపించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి రెడ్డి జశ్వంత్ జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరు సాయికుమార్ మల్లేష్ రాహుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కోహెడలో భూవివాదం

**-- కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 2:-**
అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కోహెడ గ్రామంలో సీలింగ్ మిగులు భూముల విషయంలో గ్రామస్తులు కలెక్టర్‌ను ఆశ్రయించారు. 1992 సంవత్సరంలో ప్రభుత్వం సీలింగ్ మిగులు భూములను 118 మంది బీసీ, ఎస్సీ కుటుంబాలకు తలా ఒక ఎకరం చొప్పున మొత్తం 118 ఎకరాలు కేటాయి ంచిందని గ్రామస్తులు తెలిపారు.అయితే కొన్నేళ్ల తర్వాత ఆ భూములను పోలీస్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు అవసరమని పేర్కొంటూ ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని వారు ఆరోపించారు. ఆ సమయంలో భూములు వెనక్కి తీసుకున్న ందుకు ప్రతిగా ఒక్కొక్కరికి 300 గజాల చొప్పున ఖాళీ స్థలం నష్టపరిహారంగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కానీ ఇప్పటివరకు తమకు ఎటువంటి స్థలం కేటాయిం చలేదని, న్యాయం జరగలేదని బాధితులు వాపోయారు. పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, తక్షణ చర్యలు తీసుకుని తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, తమకు హక్కుగా రావాల్సిన స్థలాలను కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# గాంధీ విగ్రహాలు కాదు..

**- సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి**
**- విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి**
**- తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ**



**హైదరాబాద్,మార్చి02:** గాంధీ విగ్రహాలు కాదు.. సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు నిర్మించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థులతో కలిసి ఆయన లేఖలు వ్రాశారు. అనంతరం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు బాండ్ పేపర్లు రాయించుకొని హాల్ టికెట్లు ఇచ్చారని అన్నారు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేలాధి కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు, మూసీ నది సుందరీకరణ చేపట్టడం కాదు ముందుగా సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఒక్కటి కూడా సంక్షేమ హాస్టళ్లకు స్వంత భవనాలు లేవని, అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యాజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, పరీక్షల సమయంలో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని, విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఢిల్లీ వరకు వెళ్ళి రాహుల్ గాంధీని కలిసి వివరిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు నరేష్, మోహన, రాంబాబు, జగన్, అభిలాష్, లక్ష్మణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**- అభినందనలు తెలిపిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్, పలువురు ప్రముఖులు.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-**
ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్టంలో వచ్చే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎలక్షన్లో బిజెపి పార్టీ తమ సత్త చాటుతుందని మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు, బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం డా. బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు వద్ద కళ్లెం జంగారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, పలువురు ప్రముఖులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు పూలమాలలు ప్రత్యేక బహుమతులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.....తనపై ప్రేమ అభిమానాలతో తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.గడ్చిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని,ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని వచ్చే స్థానిక సంస్థలు మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణలో మెజార్టీ స్థానాన్ని దక్కించుకొని కాషాయం జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని సత్యనారాయణ, ముత్యాల మహేందర్, ఆడెపు రాఘవేంద్ర స్వామి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఎన్నో యాదగిరి రెడ్డి, నరేందర్ గౌడ్ పలువురు బిజెపి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# యుద్ధం ఎఫెక్ట్ హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమాన సర్వీసులు రద్దు

**హైదరాబాద్ :** ఇజ్రాయెల్–ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణం ఏర్పడటంతో అంతర్జాతీయ విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఆదివారం కువైట్, అబుదాబీ, రియాద్, మస్కట్, షార్జా, బహ్రెయిన్, దమ్మామ్, జెడ్డా, మదీనా, దోహా, దుబాయ్ నగరాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆయా ఎయిర్?పోర్టుల్లోనే ఆగిపోయాయి. ఉద్రిక్తత పరిస్థితులు : ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగిస్తున్న ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ భారీగా తగ్గింది. ఆయా దేశాల్లో ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాతనే గల్ఫ్ దేశాల విమాన సర్వీసులు పునఃప్రారంభం అవుతాయని ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు. ఎయిరిండియా ట్వీట్ : ఐరోపా దేశాలకు వెళ్లాల్సిన ఆరు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. అమెరికా సహా ఐరోపాలోని కొన్ని దేశాలకు వెళ్లాల్సిన విమానాలను మిడిల్ ఈస్ట్‌లో ఉన్న ప్రత్యామ్నాయ గగనతల మార్గాల ద్వారా నడిపిస్తున్నామని తెలిపింది. అవి కూడా ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించింది. దుబాయ్, షార్జా విమానాలన్నింటినీ రద్దు చేసినట్లు స్పైస్‌జెట్ తెలిపింది. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎయిర్‌పోర్టుకు రావాలని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్స్‌లో పోస్టు చేసింది. యోగ క్షేమాల సమాచారం : మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రం కావడంతో హైదరాబాద్ ఆందోళన చెందుతోంది. ఉపాధి, ఉన్నత




చదువులు, పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆయా దేశాలకు వెళ్లిన తమ వారు క్షేమంగా తిరిగి వస్తారో లేదోనన్న ఆందోళన హైదరాబాద్ నగరంలోని సైదాబాద్, టోలీ చౌకి, పాతబస్తీ ప్రాంతాల్లోని బంధువులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఫోన్ చేసి వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గల్ఫ్ దేశాలతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ ప్రాంతాల్లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు వేల సంఖ్యలో ఉన్నారు. అమెరికన్ కాన్సులేట్ వద్ద భద్రత : యుద్ధం తీవ్రరూపు దాల్చడం, పలు విమాన సర్వీసులు రద్దు కావడం, గగనతలాన్ని మూసివేయడంతో అక్కడి వారు తమ తమ స్వదేశాలకు వెళ్లాలన్న మార్గాలు లేకుండా . ప్రస్తుతం యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు బంకర్లలో తలదాచుకుంటున్నారు. ఆహారం, తాగునీటి నిల్వలు నిండుకుంటుండటంతో భయాందోళనలు ఎక్కువైపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్, ఇతర విదేశీ కార్యాలయాల వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. టూర్‌కు వెళ్లి చిక్కుకున్నారు : మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు దుబాయిలో చిక్కుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌కు చెందిన బంగారు నగలకు ఫైనాన్స్ చేసే ఓ కంపెనీ తమ బ్యాంకులో పని చేస్తున్న 340 మందిని నాలుగు రోజుల కిందట దుబాయి టూర్?కు తీసుకెళ్లింది. అందులో 8 మంది మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారంతా షెడ్యూల్? ప్రకారం పర్యటన ముగించుకొని శనివారం స్వదేశానికి రావాల్సి ఉంది. కానీ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులతో దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని పూర్తిగా మూసేశాయి. దీంతో వారంతా ఎయిర్?పోర్టులోనే చిక్కుకున్నారు. అనంతరం వారికి కంపెనీ ప్రతినిధులు హోటల్‌లో బస చేసేందుకు ఏర్పాటు చేశారు. అమెరికా కాన్సులేట్ వద్ద నిరసనలు : ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణ వార్తతో ఆదివారం పాకిస్థాన్ రణరంగంగా మారింది. ఖమేనీ మృతికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు కరాచీలో ఉన్న అమెరికా కాన్సులేట్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నిరసనకారులు, భద్రతా దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో 10 మంది మరణించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. 30 మందికిపైగా గాయపడినట్లు పేర్కొన్నాయి. మరోవైపు, ఖమేనీ మృతికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో సైతం ఆందోళనలు చెలరేగాయి.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులను తక్షణమే తీసుకురావాలి



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 2:** మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..పశ్చిమ ఆసియా ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల రీత్యా గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులను తక్షణం సురక్షితంగా తీసుకురావాలి: రాష్ట్ర ప్రభుత్వానికి సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి..మధ్య పాశ్చ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న తెలంగాణ వాసులను సురక్షితంగా తీసుకురావాలని మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు, శాసనసభాపక్ష బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి. సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాంతమునకు చెందిన వేలాది మంది గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారని, ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితుల్లో అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు, భద్రత కొరవడిందన్నారు. మరోవైపు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు వల్ల చాలా మంది ఎక్కడకిక్కడ చిక్కుకుపోయి, అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. అందువల్ల రాష్ట్రానికి చెందిన వారందరినీ సురక్షితంగా ఇక్కడికి తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ఈ విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుని, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా వారందరినీ తరలించాలని కోరారు. ఇంకా గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలతో కూడా సమన్వయం చేసుకుని, తెలంగాణ వాసుల పరిరక్షణకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా అక్కడి వారి పరిస్థితిని ఎప్పుడికప్పుడు, వారి కుటుంబాలకు తెలియజేసే విధంగా ఇక్కడ ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా అందుబాటులోకి తేవాలని సూచించారు. తెలంగాణ వాసుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్న సబితా ఇంద్రా రెడ్డి,. ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం.. తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్

**న్యూఢిల్లీ, మార్చి 2:** మధ్యప్రాచ్యంలో(పశ్చిమాసియా) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం(పశ్చిమాసియా) ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ




పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24ఞ7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ఆ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# పేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం

**- పోల్కంపల్లి సర్పంచ్ కొండల్ గౌడ్.**



**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం:** పేద ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతొ సీఎం రిలీఫ్ ఫండ్ ఎనిమిది మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరం అని అన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ ముదిరాజ్ వార్డు సభ్యులు మాడ్గుల కర్ణాకర్ రెడ్డి, కంబాలపల్లి బాల్ రాజ్, గుండ్ల బాలమణీ అశోక్ గౌడ్, కావలి సుధారాణి వెంకటేష్ ముదిరాజ్, సుక్క మేఘన మహేందర్, చేపూరి స్వాతి శ్రీనివాస్, గునుకుల మల్లేష్ యాదవ్, కట్ట పార్వతిశంకర్, మున్గనూరి మనోరమ పురుషోత్తం, మాచర్ల మమత నరేష్, గుండ్ల భాస్కర్ గౌడ్, గూడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టులో విచారణ

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కేసీఆర్, హరీశ్?రావు, ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణచేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తుండగా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరపున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గతంలో కేసీఆర్ హరీశ్‌రావులు ఇచ్చిన పిటిషన్‌లో పేర్కొన్నారు. నివేదిక కాపీని అందజేయకుండా ప్రభుత్వం మీడియా ప్రచురణలకు ఇవ్వడంలో దురుద్దేశపూరితం, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని




ఆరోపించారు. కాళేశ్వరం లోపాలకు నేను ఏ విధంగా బాధ్యుడినో చెప్పాలి : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైనటువంటి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో డిజైనింగ్ లోపాలు, ప్రణాళిక సహా అన్నింటికీ సీఎంగా తానే బాధ్యుడినంటూ జస్టిస్ ఘోష్ కమిషన్ ఏవిధంగా నిర్ణయించిందో చెప్పాల్సినటువంటి అవసరం ఉందంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల హైకోర్టుకు నివేదించారు. ప్రభుత్వం అందించినటువంటి రికార్డుల ఆధారం గా నిర్ణయించడమనేది సరికాదని ఆయన అన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారా లను సమర్పించి వివరణ తీసుకున్నాక మాత్రమే ఓ నిర్ధారణకు రావాల్సి ఉంటుందన్నారు. అయితే కమిషన్ ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిందని హైకోర్టుకు నివేదించారు. సాక్షిగా పిలిచి దోషిగా అభియోగాలు మోపారని కేసీఆర్ తన పిటిషన్‌లో తెలిపారు. తన ప్రతిష్ఠ దెబ్బతీసేలా నిర్ధరణ ఉన్నప్పుడు, అందుకు గల ప్రాతిపదికను సెక్షన్ 8 బీ, సీ ప్రకారం నోటీసు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. పిటిషనర్‌కు వ్యతిరేకంగా అభియోగాలు మోపిన వారి వివరాలు చెప్పలేదన్న కేసీఆర్, వాంగ్మూలం ఇచ్చిన వారిని ప్రశ్నించే అవకాశం ఇవ్వలేదన్నారు.

# రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన వేళ.. కల్వకుంట్ల కవిత ట్వీట్

**వికారాబాద్ :** వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో ప్రసంగించేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ .. ఇవాళ తెలంగాణకు వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో హాజరయ్యారు. అయితే రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చిన వేళ.. తెలంగాణ జాగృతి చీఫ్ కవిత.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు సంధించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై రాహుల్ గాంధీని కవిత నిలదీశారు.
ఈ సందర్భంగా ట్వీట్ చేసిన కవిత.. 'రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మీరు హామీ ఇచ్చి రెండున్నరేళ్లు అయ్యింది. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కోసం తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీ గారు మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా. మీ పార్టీ గద్దెనెక్కడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలు, ఆకాంక్షలను



చిదిమేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని అడిగితే పోలీసులతో అణచివేస్తున్నారు. యూత్ డిక్లరేషన్ బోగస్‌గా మారింది.. జాబ్ క్యాలెండర్ పత్తా లేదు.. కాంగ్రెస్ అంటేనే మోసం.. వంచన అనే మాటను నిలబెట్టుకున్నారు. రాహుల్ జీ ఇది పోరాటాల పురిటిగడ్డ.. మీ హామీని నిలబెట్టుకోండి.. 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని అమలు చేయించండి' అని పేర్కొన్నారు. ఇక పీఏసీ సమావేశంలో రాహుల్ గాంధీతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు.. పార్టీ చేపట్టే కార్యక్రమాల నిర్వహణ సహా అనేక అంశాలపై హస్తం పార్టీ నేతలతో రాహుల్ గాంధీ చర్చలు జరిపారు. గత 9 రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ట్రైనింగ్ శిబిరం కొనసాగుతోంది. ఇవాళ జరిగే ముగింపు సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, నేతలకు రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేయనున్నారు.

# పట్నం నియోజకవర్గం ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

**- బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.**


**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 2:-** హోలీ పండుగ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మండల ప్రజలందరికీ హోలీ పండుగ శాంతి, సౌహార్దం, సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పండుగ మనందరినీ ఐక్యంగా కలిపే సందర్భంగా నిలవాలని, పాత మనస్పర్థలను మరచి కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు సురక్షితంగా, ఆనందంగా హోలీ పండుగను జరుపుకోవాలని సూచిస్తూ, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా యువతకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని



పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగను సౌభ్రాతృత్వంతో జరుపుకోవాలని మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# బీవీఆర్ఐటీలో ఇంటర్వ్యూలు.. విద్యా పర్యటనలో పాల్గొన్న విద్యార్థులు

**నర్సాపూర్, మార్చి2:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో సోమవారం బాజా సే ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎం బాజా సే ఇండియా– 2026 పోటీలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 3 వరకు బీవీఆర్ఐటీ కళాశాలలో నాలుగు రోజుల పాటు విజయవంతంగా జరిగాయి. ఐదవ రోజు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన హెచ్ ఆర్ మీట్ కార్యక్రమం సోమవారం ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలతో విద్యార్థుల అనుసంధానం మరింత బలపడింది. దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లతో నేరుగా మమేకమయ్యేందుకు ప్రముఖ సంస్థలైన జేకే టయర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టీవీఎస్ మోటర్ కంపెనీ, వర్రోక్ నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ




ప్రక్రియలో భాగంగా ఎం బాజాలో పాల్గొన్న ప్రతీ విద్యార్థి బాజా అసెస్మెంట్ టెస్ట్ అనే సమగ్ర పరీక్షకు హాజరయ్యారు. ఇందులో సాధించిన ప్రతిభ ఆధారంగా సంస్థలు అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి, ఆన్లైన్ అంచనాలు, గ్రూప్ డిస్కర్షన్, సాంకేతిక ఇంటర్వ్యూలు, హెచ్ ఆర్ ఇంటర్వ్యూల వంటి పద్ధతి ద్వారా నియామక దశలకు ఆహ్వానించాయి. ఈ సందర్భంగా బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డా. మురళీకృష్ణ మాట్లాడుతూ.. హెచ్ఎర్ మీట్ ద్వారా పరిశ్రమలకు ఇప్పటికే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమైన ప్రతిభావంతులైన అభ్యర్థుల సమూహం లభించిందని వెల్లడించారు. ఫలితంగా విద్యార్థులు ఉద్యోగావకాశాల కోసం మాత్రమే కాకుండా నేరుగా పరిశ్రమల్లో అన్నారు. విద్యార్థుల విద్యా పర్యటన..నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలను శివంపేట్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 100 మంది విద్యార్థులు అలాగే 10 మంది అధ్యాపకులు సోమవారం సందర్శించారు. విద్యార్థులను రెండు బ్యాచులుగా విభజించి తద్వారా ప్రతీ విద్యార్థికి అన్ని సౌకర్యాలను సమగ్రంగా వీక్షించే అవకాశం లభించింది.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR R R DIST., TELANGANA,
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 .ROAD NO 2. MADHRA NAGAR. MANSURABAD .LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876